
RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి108 పేజీలు 04 గురువారం02అక్టోబర్2025












# జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని సందర్శించిన మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఐఏఎస్ నరహరి)

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// మాతంగి కాంప్లెక్స్ లో మాల సంఘం,టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఐ.ఏ.ఎస్). పరికిపండ్ల నరహరి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువొక్కటే మార్గమని సూచించారు.ఈ సూత్రాన్ని 100,150 సంవత్సరాల క్రితం పూలే దంపతులు, బాబా సాహెబ్ అంబేద్కర్ గార్లు తెలుసుకుని పాటించారు కాబట్టే సంఘ సంస్కర్తలుగా, రాజ్యాంగ నిర్మాతలుగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉన్న యువతకు ఇలాంటి లైబ్రరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఇలాంటి లైబ్రరీల అవసరం ప్రస్తుతం చాలా ఉందని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతీ డివిజన్లో కూడా ఒక్కో లైబ్రరీని ఏర్పాటు చేయాలని సూచించారుఇలాంటి కమ్యూనిటీ లైబ్రరీ ఏర్పాటు ఆలోచన రావడమే గొప్ప విషయం అని ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడం మరీ మరీ గొప్ప విషయం అని అన్నారు పరిషత్ అధ్యక్షుడైన రిటైర్డ్ . హెచ్.ఎం. ఎరుకల లక్ష్మణ్ రావు మరియు నిర్వాహకులను వారు అభినందిస్తూ లైబ్రరీ లో సమకూర్చాల్సిన పుస్తకాల కోసం 10 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు మొదటి సారి లైబ్రరీ సందర్శనకు వచ్చిన నరహరిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన పరిషత్ ప్రధాన కార్యదర్శి జూపాక పోచం, అందుగుల రాజేశం, మాలెం మధు, దావు రమేష్, కడమండ శ్రీహరి, నంది నరేష్, పిట్టల వెంకటి, ముక్క సుదర్శన్, అందుగుల లింగయ్య, దాసరి రామస్వామి, ఎరుకల లింగమూర్తి, సంకె అశోక్, పంజ అశోక్, పర్వ వినేష్, దాసరి రమేష్,సంబోజు మల్లయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూపెల్లి సుమిత్ మరియు ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ప్రధానప్రెస్‌క్లబ్‌సభ్యులు

కాంగ్రెస్ నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బాలస్వామి, వినోద్..మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం జిలుగుమాడులోని గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామరాశి ఉత్సవ కమిటీ సభ్యులు యన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి పాగి బాలస్వామి, చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు జర్నలిస్టులు దుబాసి రాజేష్, పసుపులేటి శ్రీనివాసరావు,రావూరి కృష్ణ ప్రసాద్,వేముల నవీన్,కోన నరసింహారావు,కోట వెంకట్, రమేష్,గద్దల కళ్యాణ్,మంద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# భవాని మాలదారులకు కెహెచ్ఆర్ ఫౌండేషన్ అన్నదాన వితరణ

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి దండు నవీన్ ముదిరాజ్ అక్టోబర్1మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన మండల నాయకులు,కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దండు నవీన్ ముదిరాజ్,దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ మహిషాసురవర్ధిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు,ఈ సందర్భంగా దండు నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కేహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డిని,దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు దుర్గామాత వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు,ఈ కార్యక్రమంలో దండు నవీన్ కుటుంబ సభ్యులు,భవాని మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్ కండక్టర్ కు ప్రయాణంలో గుండేపోటు





మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 01,గండీడ్ ప్రతినిధి : మహబూబ్ నగర్ నుంచి తాండూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో బుధవారం మధ్యాహ్నం అపశ్రుతి చోటుచేసుకుంది. బస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ సురేష్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.బస్సు గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి గేట్ సమీపానికి చేరుకోగానే ఆయన అస్వస్థతకు లోనయ్యారు. వెంటనే ప్రయాణికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కొద్దిసేపట్లో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కండక్టర్ సురేష్‌కు ప్రథమ చికిత్స అందించి హుటాహుటిన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించిన 108 సిబ్బందిని ప్రయాణికులు అభినందించారు.




# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్: సాగర్నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఎస్ ఐ వీరేందర్మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎస్ ఐ వీరేందర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైరా సి ఐ సాగర్ పాల్గొని మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాల ముగింపు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, డిజెలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిభందనలు ఉల్లంఘించరాదాని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ ఐ వీరేందర్ మాట్లాడుతూ రామక్రిష్ణపురం,అనంతసాగర్,పాతర్లపాడు గ్రామాలు పోలీస్ నిఘాలో ఉన్నాయని అలజడులు సృష్టిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉండాలి.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ఆయా రిజర్వేషన్లను అనుసరించి పోటీ చేయు అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి పేర్కొన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జిల్లా పార్టీ సూచనతో మధిర బిజెపి కార్యాలయంలో కార్యకర్తలతో చర్చించారు.స్థానిక రిజర్వేషన్లను అనుసరించి అన్ని రకాల పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల కన్వీనర్ గుండా చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు, బాడిశ అర్జునరావు,సురోజు కనకాచారి,మోహన్ రావు,ఎలమర్తి వీరబ్రహ్మం,రామ యోగేశ్వరరావు దర్శి అనిల్,దినకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎట్టకేలకు ఉత్పత్తి దశలోకి ఆర్ ఎఫ్ సి ఎల్ పెద్దపెల్లి జిల్లా రామగుండం

**మన సాక్షి గొంతుక గోదావరిఖని**

రామగుండం కార్పొరేషన్ ఏరియా.హెచ్ టీఆర్ వైఫల్యంతో అమ్మోనియా లీకేజీ46 రోజులు ప్లాంట్లో మరమ్మతుడెన్మార్క్ నుంచి నిపుణులుప్రత్యామ్నాయ మార్గాల్లోఉత్పత్తి జరిగేలా చర్యలుబుధవారం.. నుంచి తిరిగి యూరియా ఉత్పత్తిబందుకు విడిభాగాల మరమ్మతులు చేశారు. కొన్ని విడి భాగాలను హైదరాబాద్కు పంపించి రిపేర్లు చేయిం చారు. 46 రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోవడంతో ఆర్ఎఫ్సీఎల్కు 177 లక్షల టన్నుల ఉత్పత్తి నష్టం జరిగింది. రూ. 120కోట్ల వరకు ఆర్థిక నష్టం ఏర్ప డింది. కీలకమైన సమయంలో ప్లాంట్ ఉత్పత్తి నిలిచిపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళనకు గురయ్యాయి.: రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్)ను 46 రోజుల విరామం తరువాత ఎట్టకేలకు మంగళవారం ఉత్పత్తి దశలోకి తీసుకు వచ్చారు. ప్లాంటు లైట్ ఆఫ్ చేశారు. ఆర్ఎస్ సీఎల్లో కీలకమైన హెచ్ జీఆర్ ఫెయిల్ అయ్యింది. ప్రయోగాత్మకంగా కేవలం ఆర్ఎఫ్సీఎల్లోనే ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టారు. పనరుద్ధరించిన ఐదు ఎరుషల కర్మాగారాల్లో రామగుండంలోనే ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టడం వల్ల ప్లాంట్ ఆరంభం నుంచే సమస్యలు ఉత్పత్తన్న మయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో హెకేటీఆర్ను బైపాస్ చేస్ ఉత్పత్తి చేస్తున్నారు. ప్లాంట్ రోజుకు 3850 టన్నుల సామర్థ్యం కాగా హెచ్టీఆర్ను బైపాస్ చేయడంతో రోజుకు 3500టన్నుల నుంచి 3000టన్నులు ఉత్పత్తి చేశారు. హెచ్టీఆర్ పని చేయకపోవడంతో గ్యాస్ ఒత్తిడిలో హెచ్చు తగ్గులు వచ్చి అమ్మోనియా వైడ్లైన్ లీకైం ది. దీంతో ఆగస్టు 14న ఉత్పత్తి నిలిపివేశారు. ప్లాండ్ను ఎలా పన రుద్ధరించాలనే విషయాలపై మల్లగుల్లాలు పడ్డారు.చివరికి ఆర్ఎఫ్సిఎల్కు టెక్నాలజీ సరఫరా చేసిన డెన్మార్కు. చెందిన హల్గర్ టాప్స్ సంస్థ ఇంజనీర్ వచ్చే వరకు ప్లాంట్లో మరమ్మతులు సాధ్యం కాలేదు ఎల్అండ్ నిపుణుల సహకారంతో మరమ్మతు పనులు చేశారు. ఈ హెచ్టీఆర్ను మరమ్మతు చేయా లంటే సాధ్యమయ్యే పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ప్రైమరీ రిఫార్మర్ ద్వారానే ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపట్టారు.తెలంగాణలో తీవ్ర యూరియా కొరత ఏర్పడింది. వర్షాకాల సీజన్లో గతంలో ఆర్ఎఫ్సీఎల్ నుంచే సుమారు 2.5 లక్షల టన్నుల యూరియా సరఫరా జరిగేది. ఈ సారి ప్లాంట్లో సాంకే తిక అవరోధాల మూలంగా యూరియా సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్లు ఆర్ఎఫ్సి ఎల్ వైఖరిని తప్పు పట్టారు. ఒక సమయంలో ఆర్ఎల్సీఎల్లో ఉత్పత్తి నిలిపివేతపై రాష్ట్ర ప్రభుత్వవర్గాలు సందేహాలు కూడా వ్యక్తం చేశాయి. ఇంటెలిజెన్స్ విచారణ జరిపించాయి. ప్లాంట్లో ఉన్న స్టాక్ పెద్దపల్లి జిల్లా అవసరాలకు ఆర్ఎఫ్సీఎల్ యాజ మాన్యం ఇచ్చింది. అర్ఎఫ్సీఎల్ మరమ్మతులు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ కార్యదర్శి రజత్ కుమార్ ఎప్పటికప్పుడు సమీక్షించారు.ప్లాంట్లో బుధవారం యూరియా ఉత్పత్తి జరుగనున్నది. రోజుకు 3850టన్నుల సామర్థ్యం గల ప్లాంట్లో మొదట తక్కువ బోడ్తో ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో యాజమాన్యం ఉన్నది. నెల రోజుల్లో యాసంగి సీజన్ ప్రారంభమవుతున్న పరిస్థితుల్లో ఆర్ఎఫ్ సీఎల్ ఉత్పత్తిలోకి రావడంతో రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు హడా ఊపిరి పీల్చుకున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారు.



రామగుండం ఎరువుల కర్మాగారం




# తెలంగాణ సాంస్కృతిని దేశానికి తెలియజేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి (మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రానికి చెందిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...కతార్, మాల్టా, లండన్ లో రంగుల పూలతో, తెలుగు పాటలతో, తెలంగాణ తల్లి ఆరాధనతో మెరిసిన బతుకమ్మ మహోత్సవాలు విజయవంతంగా సాంస్కృతిక యాత్రను పూర్తిచేసి తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,కోల శ్రీనివాస్, ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్ నగరంలోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియ జేసారుఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ కతార్,మాల్ట,లండన్ లలో బతుకమ్మ చుట్టూ గానం చేసిన ప్రతి స్వరం, ప్రతి నృత్యం మన తెలంగాణ ఆత్మను కవితక్క ప్రపంచానికి పరిచయం చేసింది తెలంగాణ తల్లి తేజస్సును స్వదేశం,స్వరాష్ట్రలోనే కాకండా విదేశాలలో ఆవిష్కరించి తెలంగాణ ఆడబిడ్డల గణనీయమైన సంస్కృతిని ప్రంపంచాని తెలియజేసిన గణత కవితక్కదని పాండురంగా రెడ్డి అన్నారు .కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# కార్మికుల బ్రతుకులతో ఆటలాడుతున్న కమిషనర్ సుమన్ రావు



రికార్డులు తారుమారు చేసి కార్మికుల తొలగింపుకే ప్రయత్నం తక్షణమే తప్పు లిస్టు వెనక్కి తీసుకోవాలంటూ సీఐటీయూ డిమాండ్ మన సాక్షి గొంతుక.శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్, అటెండర్లు, వాటర్‌మెన్లు, ఎలక్ట్రిషన్లు, సూపర్వైజర్లు, డ్రైవర్లు, స్వీపర్లు, కామాటి తదితర కార్మికుల బ్రతుకులతో కమిషనర్ సుమన్ రావు ఆడుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా సీఐటీయూ శంషాబాద్ మున్సిపాలిటీ సంఘం అధ్యక్షులు జగ్గల సామెల్ మాట్లాడుతూ కమిషనర్ సుమన్ రావు కావాలనే రికార్డులు తారుమారు చేసి కార్మికుల ఉద్యోగాలను సవాలు చేస్తున్నాడు. 1998, 2001 నుంచే పనిచేస్తున్న కార్మికులను మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు చేరారని తప్పుడు రికార్డులు పంపించడం జరిగింది. ఇది స్పష్టంగా కార్మికుల బ్రతుకులతో ఆటలాడటమే” అని మండిపడ్డారు.ఆపరేటర్ చందు, మేనేజర్ శ్రావణి మాధ్యమంగా ఈ తప్పుడు లిస్టు తయారు చేసి పై అధికారులకు పంపించారని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. వెంటనే ఈ లిస్టును వెనక్కి తీసుకొని, అసలు రికార్డు ప్రకారం వివరాలు సవరించి పంపించాలని డిమాండ్ చేశారు. రికార్డు తారుమారు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు.“మూడురోజులలోగా సమస్య పరిష్కరించకపోతే పని బందీకి దిగుతాం, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం” అని జగ్గల సామెల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా నాయకులు డి. నాగేష్, జయేందర్, కమిటీ సభ్యులు దశరథ, సత్తయ్య, ఎస్. రవి ఎలక్ట్రిషన్ ఎం. రాజు వాటర్ మెన్ డి. యాదగిరి పి. సంజీవ దశరథ్ అక్షిత్ ఎం. ప్రవీణ్ శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు



# ఎంబీబీఎస్, పీజీలో ప్రతిభ కనబరచిన పంది మనోజ్ఞ రెడ్డి

గవర్నమెంట్ కోటాలో ఎంబీబీఎస్ సీటు కైవసం తొమ్మిది రేకుల మాజీ ఉపసర్పంచ్ పంది రామ్ రెడ్డి దంపతుల కూతురికి ఘన సన్మానం మన సాక్షి గొంతుక.కేశంపేట.: కష్టపడి చదివి డాక్టరుగా పేదవారికి ఆపన్నహస్తం అందించాలని చిన్ననాటి నుంచే సంకల్పించుకున్న పంది మనోజ్ఞ రెడ్డి, ఎట్టకేలకు తన కలను నిజం చేసుకుంది. ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో ప్రతిభ కనబరచి గవర్నమెంట్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పంది రామ్ రెడ్డి %-% శ్రీదేవి దంపతుల కుమార్తె పంది మనోజ్ఞ రెడ్డి అత్యధిక మార్కులు సాధించి, వైద్య విద్యలో విశేష ప్రతిభ కనబరచింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు మనోజ్ఞను ఘనంగా సన్మానించారు. “డాక్టర్ వృత్తిలో పేద ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలి” అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# లింగందన గ్రామంలో సందడి చేసిన సద్దుల బతుకమ్మ

తంగేడు, తుమ్మి పువ్వులతో ఆడపడుచుల అల్లరి %-% రాజమోని కుటుంబంలో బొడ్డెమ్మ అలంకరణ షాద్ నగర్. మన సాక్షి గొంతుక : కేశంపేట మండలం లింగందన గ్రామం బుధవారం బతుకమ్మ పండుగ వాతావరణంతో కళకళలాడింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచులు తంగేడు, తుమ్మి, పునుపు పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించి గ్రామ చౌరస్తాలో గుమిగూడారు.ప్రత్యేకంగా కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ ఇంటిలో మహిళలు తంగేడు, తుమ్మి పువ్వులతో బొడ్డెమ్మను తయారు చేసి పూజలు నిర్వహించారు. పంట పొలాల్లో దొరికే సహజ పూలతో బతుకమ్మ తయారు



చేయడం ఆడపడుచులకు విశేష ఉత్సాహాన్నిచ్చింది.సద్దుల బతుకమ్మ రోజున బొడ్డెమ్మను తయారు చేసి, ఊరంతా కలిసి బతుకమ్మ ఆడటం తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని మహిళలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ “బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మ. పూలతో చేసే ఈ ఆరాధనలో మహిళల భాగస్వామ్యం సమాజానికి స్ఫూర్తి” అని అభిప్రాయపడ్డారు.



# రావిరాల పెద్దచెరువును సందర్శించిన... పాశం.నరసింహారావు

సూరంగుట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయం రహదారి బంద్ రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహ రావు ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల పెద్ద చెరువును సందర్శించిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు... అనంతరం పాశం నరసింహారావు మాట్లాడుతూ... రావిరాల గ్రామంలో పెద్ద చెరువు అలుగు వెళ్లడంతో.. అలుగు నుండి బయటికి వచ్చే సమయంలో చెత్త ఉండడంతో.. చాలా ఇబ్బందులకు.. గురవుతున్నారని తెలియజేశారు సూరంగుట ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లే దారి పూర్తిగా బందు చేయడం జరిగిందని. నా వంతు సహాయంగా.. మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ దృష్టికి తీసుకెళ్తానని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావు తెలియజేశారు ముఖ్య నాయకులు చెరువుని సందర్శించడం జరిగింది.. పాండురంగారెడ్డి, గోనెమోని బాలరాజ్, గుంతి వెంకటేష్, గడ్డం బాలేష్, గడ్డం యాదయ్య, పాశం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, కార్యకర్తలు చెరువుని సందర్శించడం జరిగింది

# స్వచ్ఛత సేవ హీ కార్యక్రమంలో ఆర్థిక అవగాహన సభ ఘనంగా నిర్వహించారు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 01 //మన సాక్షి గొంతుక// తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంగణంలో స్వచ్ఛత సేవ హీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బనగంగ కళాకారుల బృందం తో బుర్రకథ రూపంలో గ్రామ ఖాతాదారులందరికీ




అర్థమయ్యేలా ప్రదర్శనలు ఇచ్చి ఆర్థిక అవగాహన కల్పించారు. పొదుపు ప్రాముఖ్యత, రుణాల సద్వినియోగం, డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు బోధించారు.కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సుజీత్, ఎల్‌డిఎం రవి, రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్స్ కె. ప్రకాష్, బ్యాంక్ మేనేజర్ షేక్ మున్నా పాల్గొన్నారు.గ్రామ దీపికలు, గ్రామంలోని డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ షేక్ మున్నా మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ప్రమాద బీమా చేయించుకోవాలని సూచించారు. బీమా వల్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఖాతాదారులకు వివరించారు.డ్వాక్రా మహిళలు బ్యాంకులో తీసుకున్న రుణాలను క్రమ పద్ధతిలో చెల్లించాలని, అదనపు వడ్డీ పడకుండా నిర్ణీత తేదీలోపే రుణాలను చెల్లించాలని వారికి సూచించారు. ప్రమాద బీమా పాలసీలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లించుకోవాలని షేక్ మున్నా ప్రత్యేకంగా స్పష్టం చేశారు.




# పోచం బావి సాయన్న, పోచం బావి అనసూయ వర్ధంతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా గుర్రం పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు,పోచం బావి సాయన్న, పోచం బావి అనసూయ వర్ధంతి, సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, తన కుమారుడు పోచారం బావి మహేందర్ రిటైర్డ్ ఎంఈఓ జిహెచ్ ఎం, కోడలు పోచం బావి సరోజినీ దేవి జూనియర్ లెక్చరర్ రిటైర్డ్, మనుమడు ఆనంద్ కుమార్, మనవరాలు నవ్య శ్రీ, ఘనంగా నివాళులు అర్పించారు. అమ్మ నాన్న దీవెనలు మాపై ఉండాలని, మీ జ్ఞాపకాలతో స్మరించుకుంటామని ఆకాంక్షించారు.

# నిరుపేదలకు అండగా ఉంటా .. ఊటు మహేందర్

నిరుపేద కుటుంబానికి 50 బస్తాల సిమెంట్.. బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ ( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ముచ్చర్ల గ్రామంలో... బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ...ముచ్చర్ల గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను. ఊటు మహేందర్ ముచ్చర్ల గ్రామస్తుడు నిరుపేద కమ్మరి వెంకటేష్ , ఊటు మహేందర్ నీ కలిసి తన ఆర్థిక సమస్యను తెలియజేశారు.సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ 20,000 వేల రూపాయాలతో ఇప్పించారు. ప్రస్తుతం నడుస్తున్న ఇంటి నిర్మాణానికి మరియు కొన్ని రోజుల్లో వేసె ఇంటి స్లాబ్ కి సహాయం చేశారు. ఈ సందర్భంగా ఊటు మహేందర్ మాట్లాడుతూ ముచ్చర్ల (ఉట్లపల్లి) గ్రామపంచాయతీ ప్రజలకు యువతకు విద్యార్థులకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు ఏ అవసరం వచ్చిన తాను ముందుంటానని 16 సంవత్సరాలుగా ముచ్చర్లగ్రామ పంచాయతీకి గ్రామంలో దేవాలయాలు పాఠశాలలు పేద ప్రజలకు కావలసిన ఆర్థికమైన విషయాలు మరియు అనేక పనులు తన వంతు కృషి చేస్తున్నా అని ఏ అవసరం ఎవరికి వచ్చినా తన ముందుంటానని ముచ్చర్ల గ్రామపంచాయతీ అభివృద్ధి తను ఆశయమని తెలియజేశారు... ఊటు మహేందర్ బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్



## పోతినేని వరమ్మ పార్థివ దేహానికి

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ తెలుగుమహిళా సీనియర్ టీడీపీ నాయకురాలు శ్రీమతి పోతినేని వరమ్మ బంజారా కాలనీలోని తన స్వగ్రామంలో మృతి చెందారు.వరమ్మ పార్థివ దేహానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు,షేక్ జహంగీర్,బిట్రా ఉద్దంటయ్య,బాణావత్ వెంకటరమణా నాయక్ మొదలగువారు నివాళులర్పించారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన మొండితోక దీపిక




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన మొండితోక అఫ్జల్ స్వరూపల కుమార్తె దీపిక ఈ సంవత్సరం జరిగినటువంటి నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ఫాతిమా మెడికల్ కాలేజ్ కరీంనగర్ లో ఎంబీబీఎస్ సీట్ సాధించినందుకు ఆళ్లపాడు గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దీపిక నాన్నగారు ఒక సామాన్య ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడుగా గత కొన్నేళ్లుగా ఉద్యమంలో పనిచేసి కొన్ని సంవత్సరాలు క్రితం హైదరాబాదు నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ తన కూతుర్ని డాక్టర్ గా చదివించాలని కోరికతో కష్టపడి చదివించాడు. ఆయన కష్టం ఫలితంగా తన కూతురు ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు వారు ఎంతో గర్వపడుతున్నారు. చదువుకు పేదరిక అడ్డు కాదని దీపిక నిరూపించింది.అంతేకాకుండా మండలంలోని ఒక దళిత బిడ్డ మొండితోక దీపిక ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల మండల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉదారహస్తం

ఐదు లక్షల సహకారంలో భాగంగా మొదటి విడత చెక్ అందజేతకల్వకుర్తి, అక్టోబర్ 01 (మనసాక్షి గొంతుక :నారాయణపూర్ తండాలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ – సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐదు లక్షల రూపాయల సహకారం ప్రకటించారు. ఆ మొత్తంలో భాగంగా ఈరోజు తొలి విడతగా రెండు లక్షల యాభైవేల రూపాయల చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీకలు, వాటి పునరుద్ధరణ, అభివృద్ధి మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ ఐక్యత ఫౌండేషన్ తోడ్పాటుగా ఉంటుందని హామీ ఇచ్చారుఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమ మాట నిలబెట్టుకుని ఈరోజు చెక్కును అందజేసిన రాఘవేందర్ రెడ్డి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద సహకారం అందించడం గొప్ప ఉదారత అని, ఆయన భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ అంజ్య, ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహ, తార్సింగ్ తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## గౌతమి నగర్ శాంతినగర్ కూడలిలోని శ్రీ శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి లో అన్న ప్రసాద వితరణ

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//బుధవారంరామగుండం కార్పొరేషన్ ఏరియా 22,23వ డివిజన్.భాగంగా అమ్మవారు మహిషాసురవర్ధిని,అవతారంలో భక్తులకు ఎంతో ఉత్సవంగా దర్శనమిచ్చారు. మంతెన సంజయ్ అయ్యగారు అమ్మవారికి, నైవేద్యం సమర్పించిన తర్వాత మహా ప్రసాద వితరణ కార్యక్రమం అన్న ప్రసాదం కార్యక్రమంలో,కోట రజిత రాజిరెడ్డి దంపతులు.నల్లాల. స్వరూప నల్లాల, ప్రణీత్.గోపుగోని, శ్యామల మోహన్ గౌడ్ దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు.చిలుముల జ్యోతి నాగరాజు, దంపతులు నీలి రాజు జెపి చింటూ,ప్రశాంత్,జగన్ మోహన్ రెడ్డి బయ్యపు ప్రభంజన్ రెడ్డి, రామచంద్ర, హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు,కొమరవెల్లి లింగమూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారుశ్రీ శ్రీ శ్రీ దుర్గామాత ఆశీస్సులతో గౌతమ్ నగర్ శాంతినగర్ ప్రాంత ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

# జైభీమ్ ప్రీమియర్ లీగ్ - 5 కు విశేష స్పందన



స్పాన్సర్లుగా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ యువ నాయకులు, ప్రజా ప్రతినిధులుఆటగాళ్లలో ఉత్సాహం నింపిన బోడంపాటి రవీందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిషాద్ నగర్, అక్టోబర్ 01(మన సాక్షి గొంతుక ): కొందుర్గ్ మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న జైభీమ్ ప్రీమియర్ లీగ్ %– 5 (జీపీఎల్–%5) క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానుల నుంచి విశేష స్పందనను సొంతం చేసుకుంటోంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, సమాజంలో ఐక్యతకు వేదికగా నిలుస్తున్న ఈ టోర్నమెంట్ ప్రతిరోజూ రసవత్తరంగా సాగుతోంది.ఆటగాళ్లకు ఉత్తేజం కలిగిస్తూ, పోటీలను మరింత ఉత్సాహవంతం చేయడానికి బీఆర్ఎస్ యువ నాయకుడు బోడంపాటి రవీందర్ రెడ్డి ముందుకు వచ్చారు. నిర్వాహకులు అడగగానే వెంటనే మొదటి బహుమతిగా రూ.30,000/–ను స్పాన్సర్ చేసి తన సహృదయాన్ని చాటుకున్నారు.అదే విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా టోర్నమెంట్‌కు ఆర్థిక సహాయం చేస్తూ రూ.25,000/– విరాళం అందించారు. "క్రీడలు అనేవి యువత శారీరక, మానసిక అభివృద్ధికి పునాది. %జీపీఎల్%–5 విజయవంతం కావాలి" అని ఆయన ఆశీస్సులు అందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ %–% "ఇలాంటి సహకారం మాకు గర్వకారణం. నాయకులు, ప్రజా ప్రతినిధులు అండగా ఉండటంతో టోర్నమెంట్ మరింత ఉత్సాహంగా సాగుతోంది. భవిష్యత్తులో కూడా క్రీడల అభివృద్ధికి అందరూ అండగా నిలవాలని కోరుకుంటున్నాం" అన్నారు.ఈ టోర్నమెంట్‌ను వీక్షించేందుకు ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలి వస్తూ ఆటగాళ్లలో ఉత్సాహం నింపుతున్నారు. ప్రతి మ్యాచ్ రసవత్తరంగా సాగుతుండగా స్థానిక క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు.మొత్తం మీద %జీపీఎల్ –% 5 క్రీడా ప్రాంగణాన్ని క్రీడాస్ఫూర్తి, సామాజిక ఐక్యతతో నింపుతూ విజయవంతంగా ముందుకు సాగుతోంది.

## నేడు విజయదశమి సందర్భంగా

### శంకర్‌పల్లిలో రావణ దహన కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):నేడు విజయదశమి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో గురువారం రాత్రి 7 గంటలకు రావణ దహన కార్యక్రమం ఉంటుందని జై భవాని యూత్ అసోసియేషన్, దసరా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జై భవాని యూత్ సభ్యులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా రావణ దహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, కావున పట్టణ, మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, రావణ దహన కార్యక్రమాన్ని సక్సెస్ ఫుల్ చేయగలరని వారు కోరారు.



## ఎల్.బి.నగర్, గోదావరిఖని లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

మన //సాక్షి //గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని పరిశ్రమ ప్రాంతం.ఎల్.బి.నగర్, గోదావరిఖని లో మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఆలయ ఫౌండేషన్ ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని సేకరించి, రెడ్ క్రాస్ సమితికి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ %–%"రక్తదానం అనేది అత్యున్నత మానవతా దానం. ఒక్క యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుంది. తలసేమియా చిన్నారులు, ప్రమాదంలో ఉన్నవారు, గర్భిణీలు %–% వీరికి రక్తదాతలు ప్రాణదాతలు అవుతారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని జీవితంలో ఒక పర్వదినంగా భావించాలి" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రూప్–1లో ఎక్సైజ్ డి.ఎస్.పి.లుగా నియమితులైన శ్యామల సతీష్ మరియు శ్రీరాం రెడ్డి ఆలయ ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది.నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ శ్యామల.సతీష్ కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం యువతకు ఆదర్శప్రాయమైంది. ఆయన లాంటి యువకులు సమాజానికి ప్రేరణగా నిలుస్తారు" అని అభినందించారు.మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అయిత శివ సమాజసేవలో చూపుతున్న నిస్వార్థ సేవలు అద్భుతమైనవి, ప్రజలకు ఆదర్శప్రాయమైనవి అని పాల్గొన్న నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు, అంబేద్కర్ సంగం నాయకులు..లంక సురేష్, రక్త దాతలు, బస్తీ వాసులు అనేక మంది యువకులు చురుకుగా పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

మహిషాసురమర్ధిని రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుకల్వకుర్తి, అక్టోబర్ 01 (మన సాక్షి గొంతుక: కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.దశమి ఉత్సవాల సందర్భంగా మహిషాసురమర్ధిని రూపంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతూ, ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు రాఘవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువ, మెమెంటోతో సత్కరించారు. తరువాత లింగాసానిపల్లి గ్రామంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై, దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారి పోలగిరి బాబు, సంబు, తరుణ్, వాస శేఖర్, ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్, శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాసులు, కాల్వ రమేష్, జూలూరి రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే లింగాసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, శేఖర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి, సత్యం, బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తిరుగులేదు- అవినీతికి తావు లేదు... చేబ్రోలు రమ

బిఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీల బాకీలు కాంగ్రెస్ చెల్లిస్తుంది. మీరు చేసిన బాకీ కడుతూ,అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం. సంక్షేమ పథకాల విషయంలో రాజీలేదుమన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ఓర్వలేని బిఆర్ఎస్ కొత్తగా బాకీ కార్డు అంటూ కపట నాటకాలకు తెరతీసింది.గత పది సంవత్సరాల లో మీరు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు,మీతో కానీ అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తుంటే ప్రజల్లో ఉనికి కోల్పోతున్న బిఆర్ఎస్ కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉనికి కోసం చేసే ప్రయత్నం ఈ బాకీ కార్డు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, అస్తవ్యస్తం చేసి అడ్డగోలు అప్పులు చేసి,లక్షల కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము కూడపెట్టుకుని రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థికమంత్రిగా,నియోజకవర్గ శాసనసభ్యుడిగా మల్లు భట్టి విక్రమార్క రోజుకు 18గంటలు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతూ,సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ఈ తరుణంలో మీ పగటి వేషాలు ప్రజలు గమనిస్తున్నారు.ప్రజాక్షేత్రంలో రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్తారు.



# స్థానిక ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



రెండు విడతలు గా ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతలుగా సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలు, సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత నోడల్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈనెల ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలకు ఈనెల 29న షెడ్యూల్ ప్రకటించినందున ఎంపీటీసీ జడ్పిటిసి మొదటి విడత పోలింగ్ 23వ తేదీన,రెండవ విడత పోలింగ్ 27వ తేదీన నిర్వహించనున్నామన్నారు.ఓట్ల లెక్కింపు నవంబర్ 11 న ఉంటుందన్నారు.అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా ఉందని,జనగామ జిల్లాలో రెండు,మూడు విడత లు మాత్రమే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రెండో విడత పోలింగ్ నవంబర్ 4వ తేదీ న,మూడో విడత పోలింగ్ నవంబర్ 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా విడతల ప్రకారంగా పోలింగ్ నిర్వహించిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.జిల్లాలోని 12 మండలాలలో ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలోనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందన్నారు.జనగామ,స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉండదన్నారు.జడ్పిటిసి 12 మండలాలలో 12 స్థానాలు కాగా,ఎంపీటీసీ 134 స్థానాలకు గాను 783 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.మొదటి విడత 6 మండలాలైన దేవరుప్పుల,పాలకుర్తి,కొడకండ్ల,లింగాల ఘనపూర్, చిల్పూర్,ఘన్పూర్ స్టేషన్ లలో 70 ఎంపీటీసీ స్థానాలకు 417 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.రెండవ విడతలో 6 మండలాలైన బచ్చన్నపేట,జనగామ,నర్మెట్ట తరిగొప్పుల,రఘునాథపల్లి,జాఫర్గడ్ మండలాలకు 64 ఎంపీటీసీ స్థానాలకు గాను 366 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నవంబర్ 4వ తేదీన నిర్వహించే పోలింగ్ కు 6 మండలాలైన దేవరుప్పుల,పాలకుర్తి,కొడకండ్ల,లింగాల గణపూర్,చిల్పూర్ ఘన్పూర్ స్టేషన్ లలోని 144 గ్రామపంచాయతీలోని 1310 వార్డులకు,అదేవిధంగా నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహించే ఆరు మండలాలైన బచ్చన్నపేట,జనగామ,నర్మెట్ట, తరిగొప్పుల,రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలలోని 136 గ్రామపంచాయతీలోని 1224 వార్డులకు పోలింగ్ జరుగుతుందన్నారు.జిల్లాలో మొత్తం 4,01,496 ఓటర్లు ఉన్నారని అందులో మహిళలు 2,02,963 ఓటర్లు ఉండగా పురుషులు 1,98,525 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఎఫ్.ఎస్.టి. బృందం ఏర్పాటు,జోనల్ అధికారులుగా 41 మందిని నియమించడం జరిగిందన్నారు.జిల్లాలో నాలుగు లక్షల 83 వేల 231 బ్యాలెట్ పేపర్లు అవసరం ఉండగా ఐదు లక్షల 756 బ్యాలెట్ పేపర్లు ఉన్నాయన్నారు.బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని సిబ్బంది కి ఎన్నికల విధులు కేటాయించడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.సమావేశాల నిర్వహణ కొరకు,ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ,ర్యాలీల నిర్వహణ కొరకు ముందస్తు అనుమతి పొందాలన్నారు.పోలింగ్ నిర్వహణలో పాల్గొనే వివిధ పార్టీల ఏజెంట్ లు గుర్తింపు కార్డులు పొందాలన్నారు.ఎన్నికలను సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు.ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు కాంగ్రెస్ బృంగి భాస్కర్,బి.ఆర్.ఎస్.రావెల రవి,సిపిఎం జోగు ప్రకాష్, బి.ఎస్ పి తాంద్ర అఖిల్, బి.జె.పి.జగదీష్,జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత,జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప,ఎన్నికల నోడల్ అధికారులు విక్రమ్ కుమార్, చంద్రశేఖర్,వెంకటరెడ్డి,రఘు, కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: బిజెపి సీనియర్ నేత భవాని నందు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల ప్రజలకు మహాలింగాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నేత భవాని నందు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవాని నందు విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన నివాసంలో మాట్లాడుతూ శంకర్‌పల్లి జెడ్పిటిసి ఎస్సీలకు రిజర్వు అయ్యిందని, తాను బరిలో ఉన్నానని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఒకే పార్టీలో ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేశానని, పార్టీ తనకు అవకాశం ఇస్తే, జడ్పిటిసి అభ్యర్థిగా గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

## స్టేట్ బెస్ట్ ఇన్నోవేటివ్ టీచర్ గా బానోతు రవీందర్ కు ఘనంగా సన్మానం



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:నిరంతరం విద్యార్థుల ఎదుగుదలనే ధ్యేయంగా తపించే,విలువలతో కూడిన జీవితం,ఉన్నత క్రమశిక్షణ కలిగి పిల్లలను సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని సదుద్దేశంతో వారికి అందుబాటులో ఉన్న వస్తువులను,పరికరాలను, పరిసరాలను ఆధారంగా చేసుకొని అత్యంత సులభంగా తక్కువ ఖర్చుతో దొరికే వస్తువులతో తమ ఇంట్లోనే కృత్యం చేసే విధంగా తయారు చేయాలని విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లుట్లలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న బానోతు రవీందర్ ప్రోత్సహించడం జరిగింది.మనకు అందుబాటులో ఉన్న "లో కాస్ట్ –నో కాస్ట్" వస్తువుల ద్వారా విద్యార్థులకు వారికి అవసరమైన సైన్స్ ప్రయోగాలు చేయడం జరుగుతుంది.విద్యార్థులు చాలా ఆనందంగా కృత్యాలను,తమ చేతులతో పట్టుకుని తయారు చేస్తారు.విద్యార్థులు సైన్స్ విషయ పరిజ్ఞానాన్ని అందించే సామర్థ్యం కలుగుతుంది.సృజనాత్మకతను సైన్స్ ప్రావీణ్యతను పెంచి,శాస్త్రీయ అంచనాలు, పరిశీలనాత్మకతను రేకిత్తించేందుకు,భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానం పట్ల ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుంది.గతంలోరాష్ట్రీయ ఆవిష్కార సప్తహ, రాష్ట్రస్థాయి సృజనోత్సవం, హైదరాబాద్ ఫెస్ట్,రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో పాల్గొనడం జరిగింది.అలాగే బాల విజ్ఞాన మేళా,తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్, రాష్ట్ర,జిల్లా చెకుముకి సైన్స్ సంబరాలు,సృజనోత్సవం, కళా ఉత్సవ్, స్వచ్ఛ భారత్, బడిబాట,హరితహారం, సైన్స్ ఫెయిర్, సైన్స్ టాలెంట్ టెస్ట్ ,సైన్స్ సెమినార్, కాకతీయ వైభవ్ సప్తాహ, సైబర్ అవేర్నెస్ వంటి కార్యక్రమాలలో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి బహుమతులను పొందారు.రాష్ట్ర స్థాయి స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ గ్రాండ్ ఫినాలే 2021,సైన్స్ ఫెయిర్ లో భాగంగా ఉపాధ్యాయ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం, తెలంగాణ రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు–2023 జనగామ జిల్లాలో నిర్వహించడం వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు.బానోతు రవీందర్ కు జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ,హైదరాబాద్ వారు ప్రకటించిన రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో మై గేట్ సీఈవో అనీష్ ఆంటోనీ,జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ బాధ్యులు అరుణ్ కుమార్ చే శాలువా సర్టిఫికెట్లతో పాటు 5000 రూపాయల రివార్డును అందజేశారు.ఈ సందర్భంగా బానోతు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ప్రతి రోజు నూతనోత్సాహంతో కాలంతో పాటు కొత్త మార్పులు అనుగుణంగా మారాలని,విద్యార్థులకు అర్థమయ్యేలా ఆహ్లాదాన్ని కలిగించేలా బోధించాలని తెలిపారు.నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు,నా వృత్తి జీవితంలో సహకరించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు,నన్ను గుర్తించి అవార్డును అందజేసిన జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



## సేవ దృక్పథంతో స్పందించే మనసుకి ప్రతి రోజు పండుగే: అమీర్అలి ఫౌండేషన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పట్టణంలోని రేండు కుటుంబాలకి దసరా పండుగ పురస్కరించుకుని అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గౌస్ బాబ బియ్యం యూసుఫ్ కూరగాయలు జానిపాష కిరాణం సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం రమణయ్య మాట్లాడుతూ అమీర్అలి ఫౌండేషన్ తరుపున రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకూ రంజాన్ కిట్ అందించటం దసరా సందర్భంగా నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు అందించటం జరుగుతుంది ప్రతి ఒక్కరు సేవా స్పూర్తి తో ముందుకు రావలని కొరారు. ఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ మనం పండుగ చేసుకునే సందర్భంలో మన చుట్టూ పక్కల ఉన్న నిరుపేద కుటుంబాలకు చిరు సహాయం చేద్దాం కులమతాల అతీతంగా మనం చేసే నిస్వార్థ సేవకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. అమీర్అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలి మాట్లాడుతూ నేను అని అగిపోకుండా మనం అని ముందుకు వచ్చి రేండు కుటుంబాలకి చిరు సహాయం అందించిన మిత్రులకి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో లింగారెడ్డి నక్కల మన సాక్షి గొంతుక రిఫోర్టర్.గౌస్ బాబ తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీశ్ రెడ్డి, నాయకులు.



మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//లగోదావరిఖని పరిశ్రమ ప్రాంతం.మీలో ఉన్న ఈ ప్రశ్నించే తత్వం అందరిలో రావాలి..అప్పుడే రామగుండంలో విధ్వంస పాలన ఆగాలి... పదవి లేకపోయినా రామగుండం నగర పాలక సంస్థలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతున్న మీ నిజాయితీకి ఫిదా... ఇలా ప్రతి ఒక్కరు నిజాయితీగా అక్రమాలకు పాల్పడేవారిని ప్రశ్నించే రోజు రావాలి' అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, వీహెచ్ఎర్ ఫౌండేషన్ అధినేత వ్యాళ్ల హరీశ్ రెడ్డి పేర్కొ న్నారు. నగరంలోని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు దంపతుల ఇంటికి వెళ్లారు హరీశ్ రెడ్డి. కార్పొరేషన్ జరుగుతున్న అవినీతి వ్యవ హారంపై అడిగి తెలుసుకున్నారు. నగర పాలక సంస్థలో జరుగుతున్న అనేక కుంభకో ణాలను గతంలో విజిలెన్స్ కమిషనర్కు ధైర్యంగా ఫిర్యాదు చేసి అక్రమాలకు కళ్లెం వేయడమే గాకుండా ఇటీవల నగర పాలక సంస్థలో రూ.13 కోట్లతో నిర్వహించినబీఆర్ఎస్ నాయకుడు వ్యాళ్ల హరీశ్ రెడ్డిమాజీ కార్పొరేటర్ దంపతులకు అభినందనయూజీడీ పనులకు సంబంధించిన టెండ ర్లలో అధికారులు, కాంట్రాక్టర్లు, అధికార పార్టీ నేతలు కుమ్మక్కై అవకతవకలకు పాల్ప డ్డారని ముందుకు వచ్చి ఆరోపణలు చేయ డం, సీడీఎంఏకు ఫిర్యాదు చేయడం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలా సమాజంలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించే మీకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుం దని ధైర్యం చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగుండం కార్పొరేష న్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమనీ, అప్పుడు వీరి వ్యవహారం అంతా బయట పెడుతామని భరోసా ఇచ్చారు. ఇక్కడ బీఆర్ ఎస్, టీబీజీకేఎస్ నాయకులు ఉన్నారు. అనంతరం హరీశ్ రెడ్డిని సన్మానించారు.



## పువ్వులనే పూజించే పండగ బతుకమ్మ పండగ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం నవంబర్ 01 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలంలో గుంజపాడుగు, శ్రీ రాములపల్లి, గుట్టలపల్లి గ్రామాలలో బుధవారం బతుకమ్మ పండగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.బతుకమ్మ తెలంగాణకు చెందిన అతి ముఖ్యమైన పండుగ,అక్క,చెల్లెలు ఆరాధించే పండుగ.తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి,చివరి రోజున వాటిని నీటిలో నిమజ్జనం చేస్తారు.ఈ పండుగ స్త్రీలు, ప్రకృతి అందాలను, స్త్రీ శక్తిని, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.ఈ పండుగకు మహిళలు వారి పుట్టింటికి వచ్చి పువ్వులతో బతుకమ్మను పేర్చి ప్రేమానురాగాలతో అందరూ కలిసి తెలంగాణ సంస్కృతిని చాటేలా అట, పాటలతో మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు.


# చేగుంట పట్టణ కేంద్రంలో పలుచోట్ల ఘనంగా, సద్దుల బతుకమ్మ సంబరాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 1**










మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఎంగిలిపూల, బతుకమ్మతో మొదలయి సద్దుల బతుకమ్మ వరకు ఘనంగా ఆడపడుచులకు తెలంగాణ సంస్కృతికి తెలంగాణలోని ప్రతి ఊరు రంగురంగుల పూలతో తంగేడు పువ్వు గుణకపువ్వు బంతి పువ్వులు చమంతి లాంటి పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి పాటలు పాడుకుంటూ కోలాటలు ఆడుతూ డిజె సౌండ్ తో బతకమ్మ పాటలతో ఆడుతూ సుందరంగా మారుతోంది.ప్రపంచమంతా పూలతో పూజిస్తే.. పూలనే పూజించే గొప్ప సంస్కృతి మనది. ప్రకృతిని ఆరాధించే మహోన్నత వారసత్వానికి ప్రతీక మన బతుకమ్మ పండుగ. బతుకమ్మను తీసుకువెళ్లి చెరువుల్లో కుంటలలో వేసి నువ్వు మమ్మల్ని చల్లగా చూడాలని చిన్న పెద్దలు అందరూ కోరుకుంటారు అమావాస్య మొదలు దుర్గాష్టమి వరకు జరిగే మహోన్నత వేడుక. మొదటి రోజైన అమావాస్య నాడు 'ఎంగిలిపూల' బతుకమ్మను ఈరోజు పేరుస్తారు సాధారణంగా మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజున ఇంటి యజమాని పితృదేవతలకు తర్పణాలు విడుస్తారు. పిండ ప్రదానం చేయలేని వాళ్లు పెద్దల పేరిట బ్రాహ్మణుడికి సాయిత్యం (వంట సామగ్రి) ఇస్తారుఈ సందర్భంగా పెద్దలకు ప్రీతిగా పెసరపప్పు గారెలు, పాయసం నైవేద్యంగా సమర్పిస్తారు. సాయంత్రం గుమ్మంలో నీళ్లు చల్లి, ముగ్గులుపెడతారు. ఉదయాన తెచ్చుకున్న తంగేడు పూలు, గుమ్మడి పూలు, గునుగు పూలతో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ పేర్చుతారు. వీధిలోని వారంతా బతుకమ్మ ఆడతారు. ఉదయం నానబెట్టిన (మిగిలిన వడపప్పు) పెసరపప్పు, దోసకాయ ముక్కలు నైవేద్యంగా పెడతారు. పెద్దలకు పెట్టగా మిగిలింది కనుక ఎంగిలి (వాడిన) పప్పుగా, భోజనాలయ్యాక పేర్చే బతుకమ్మ కనుక దీనిని ఎంగిలి పూల బతుకమ్మ అని పిలుస్తుంటారు. ఇవాళ్టి నుంచి మొదలయ్యే బతుకమ్మ సందడి తెలంగాణ వైభవాన్ని తొమ్మిది రోజులు చాటుతుందిఇక రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బియ్యం బతుకమ్మ, ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు బతుకమ్మ అని పిలుచుకుంటారు. తెలంగాణలో అన్ని పండుగలో బతుకమ్మ పండుగ చాలా ప్రాముఖ్యమైనటువంటిది భాగముగా సంప్రదాయా దుస్తులు, ధరించుకొని ఆడపడుచులు రంగు రంగుల పట్టు చీరలు కట్టుకొని ఎంతో సంతోషంగా ఆనందంగా ఆటపాటలతో ఈరోజు గడుపుతారు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను అలకరించడం జరుగుతుంది. మన తెలంగాణ సాంస్కృతిలో భాగంగా బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది బతుకమ్మ చరిత్రను తెలియజేసేట టువంటి సంప్రదాయ, ఆట పాటలతో ఆడుతూ బతుకమ్మను, ఈ కార్యక్రమంలో ఆనవాయితీ ప్రకారం బతుకమ్మను డబ్బు చప్పుళ్లాతో బతుకమ్మలను ఎదుర్కొలు పలుకుతూ ఇళ్ల నుండి తెచ్చి బతుకమ్మ పాటలు పాడుకుంటూ చెరువులలో కుంటలలో వేస్తూ మళ్లీ సంవత్సరం మా ఇంటికి తిరిగిరా బతుకమ్మ అనుకుంటూ చెరువుల కుంటలలో నిమజ్జనం చేస్తారు, చేగుంట , ఎన్ హెచ్ 44 రోడ్ దగ్గర చేగుంట పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి రోడ్డు దాటించడం లో వచ్చిన బతుకమ్మలు వేయడానికి వచ్చిన మహిళలను దాటించడానికి ఆయన సహాయశక్తులతో దాటించడం జరుగుతుంది అలాగే చేగుంట గ్రామపంచాయతీ సిబ్బంది వాళ్లు కూడా సహకరించడం జరుగుతుంది



## స్మాల్ ఇండస్ట్రీ అధినేత పాపారావు ఆధ్వర్యంలో ఆయుధ పూజ

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 1 హైదరాబాద్ కూకట్ పల్లి పరిధిలోని ప్రశాంత్ నగర్ లో గల డైనోఫ్లెక్స్ కంపెనీ అధినేత పాపారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆయుధ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్మికులతో పాటు వివిధ కంపెనీ అధినేతలు పాల్గొన్నారు. కంపెనీ కార్మికులకు బోనస్ తో పాటు స్వీట్లు భోజన సదుపాయం కల్పించిన పాపారావు జర్నలిస్టులను కూడా అదేవిధంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్మికులతో పాటు పాపారావు కుటుంబ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న రామన్న సేవలు మరువలేనివి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 1 హైదరాబాద్ బాలానగర్ ప్రాంతానికి చెందిన సుపరిచితులు మంచి మనసున్న వ్యక్తి రామన్న సేవలు మరువలేనివి ఆపదలో ఎవరున్నా నేనున్నా అంటూ ముందుకు వచ్చే రామన్న మనసు వెన్నతో పోలుస్తూ ఉంటారు. అటువంటి రామన్న ఈరోజు ఎంతో మందికి తన ఆయుధ పూజ ద్వారా తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి వ్యక్తిని పిలిచి తను కష్టపడి సంపాదించిన దానిలో ఒక వంతు సహాయం చేస్తూ ఆయుధ పూజలో తన వంతు సహాయం చేసి మానవత్వం ఉన్న మనిషిగా సమాజంలో గుర్తింపు పొందాడు. అతని కుటుంబ సభ్యులు తన సహాయాన్ని వెనుక నుండి తట్టి లేపుతూ ముందుకు పోవాలని సహకరిస్తూ పేదవారి కష్టంలో ఆదుకుంటూ ముందుకు పోతున్న రామన్న జీవితం ఎప్పటికీ కొలువ లేనిది అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పెద్దపల్లి: స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన కలెక్టర్



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని// బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల లిఅదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## వరుసగా మెడికల్ సీట్లు సాధిస్తున్న గొల్లపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం నవంబర్ 01 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు మెడికల్ సీట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎనుగుల మల్లయ్య మాట్లాడుతూగత సంవత్సరం మహేందర్ అనే విద్యార్థికి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు రాగా ఈ సంవత్సరం,విద్యార్థి చందం రాజేష్ కి ఇటీవల జరిగిన మెడికల్ కౌన్సిలింగ్లో హైదరాబాద్ పటాన్చెరువు లోని టి ఆర్ ఆర్ ఎం ఐనోల్ మెడికల్ కళాశాలలో సీటు లభించింది. కళాశాలలో చదివిన ఆ విద్యార్థి నీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.విద్యార్థి మాట్లాడుతూ గత సంవత్సరం కళాశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన గైడెన్స్, లెక్చరర్లు అందించిన సహకారంతోనే నేను మెడికల్ సీటు సాధించానని అందుకని నేను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రుణపడి ఉంటానని విద్యార్థి తెలియజేశాడు. అంతేగాక ఏ విద్యార్థి అయినా లెక్చరర్ల సహకారం తల్లిదండ్రుల మద్దతు కష్టపడితే కచ్చితంగా సీటు సాధించవచ్చని విద్యార్థులు తెలిపారు.



## శ్రీనివాస గేర్ వీల్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 1 హైదరాబాద్ బాలానగర్ లోని స్మాల్ ఇండస్ట్రీ శ్రీనివాస గేర్ వీల్స్ ఆధ్వర్యంలో ఆయుధపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నేతలతో పాటు స్మాల్ ఇండస్ట్రీ అధినేతలు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస గేర్ వీల్స్ ఇచ్చిన ఆతిథ్య స్వీకరించి స్వీట్లు స్వీకరించి తమ సంతోషాన్ని మీడియాతో పంచుకున్నారు



## స్మాల్ ఇండస్ట్రీ అధినేత సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఆయుధ పూజ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 1 హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ స్మాల్ ఇండస్ట్రీ అధినేత నామ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఆయుధ పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజకు వివిధ కంపెనీ అధినేతలతో పాటు మాజీ బాలానగర్ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య తోపాటు ప్రముఖ జర్నలిస్ట్ రాజగోపాల్ నామ సుధాకర్ బాబు కుటుంబ సభ్యులు ఆయుధ పూజలు పాల్గొన్నారు. అనంతరం నామ సుధాకర్ బాబు ఇచ్చిన ఆతిథ్యం స్వీకరించి తరలి వెళ్లారు.

## కారు బైక్ ని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 1 మెదక్ జిల్లా చేగుంట నుండి బోనాల్ దారిలో కారు బైక్ కి రోడ్డు ప్రమాదం జరిగింది ఇబ్రహీంపూర్ కు చెందిన మాజీ సర్పంచ్ రాములు కుమారుడు అతని స్నేహితులు పని నిమిత్తం చేగుంటకు వెళు తుండగా రాంగ్ రూట్లో వచ్చి అనంతసాగర్ కి చెందిన మేకల రమేష్ మరియు అతని స్నేహితుడు బైక్ పై వస్తున్న ఇద్దరు యువకులను ఉల్లి తిమ్మాయిపల్లి శివాలయం కమాన్ సమీపంలో కారు ఢీకొట్టడం జరిగింది వారి ఇద్దరికీ తీవ్ర గాయాలు జరిగాయి చికిత్స నిమిత్తం చేగుంటలో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వారు వాళ్లను ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదుకు తరలించడం జరిగింది ఘటన స్థలానికి పోలీసు వారు వచ్చి దర్యాప్తు జరిపారు కారు బైక్ని పోలీసువారి ఆధ్వర్యంలో ఉంచారు

## మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం



మండల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్, ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ జరుపుకుంటాము చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని, మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటింది జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# బిజెపి నుండి చేరికలు ఆవాస్తవం...



బిజెపి పార్టీకి వీరికి ఎలాంటి సంబంధం లేదు ..మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో కట్కూర్ గ్రామానికి చెందిన కాదునూరి పాండు ,ఐలయ్య చేరినట్లుగా వచ్చిన వార్తను ఖండిస్తున్నామని జనగామ జిల్లా ఓబీసీ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ ఏనుగుల ఎర్ర రామన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్కూర్ గ్రామానికి చెందిన పాండు, ఐలయ్య బిజెపి పార్టీకి చెందినవారు కాదని వారు గతంలో ఎమ్మెల్యే ఎన్నికలలోనే వేరే పార్టీలో చేరి అందులో మనుగడ లేక ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరి స్థానిక ఎన్నికలు వస్తున్న సందర్భంగా బిజెపి పార్టీ పైన బురదజల్లే రాజకీయం చేస్తున్నారని, వారి ఆటలు ఇక సాగమని హెచ్చరించారు. అసలైన బిజెపి కార్యకర్త పార్టీ మారారని దేశం కోసం సేవ చేయడానికి ముందుంటారని రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కమలం పువ్వు జెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# జంగిటి నరేష్ కు ఘన సన్మానం

పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు సరైన గుర్తింపు...మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జంగిటి నరేష్ కు ఎస్సీ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ గా నియామకమైనందున బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్మానించడం జరిగింది. అనంతరం వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని, దానికి ఉదాహరణ జంగిటి నరేష్ ఉన్నత పదవి లభించడం అని అన్నారు. ఈ సందర్భంగా జంగిటి నరేష్ మాట్లాడుతూ నాకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ఎంపీ చామల కిరణ్ ,జనగామ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు కొమ్మురీ ప్రతాపరెడ్డి, ఆరే ప్రశాంత్ గౌడ్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం సీనియర్ నాయకులు బాలకిషన్ , జిల్లా రాజేశ్వర్, మహాత్మ చారి, ఎండి గౌస్, జిల్లా సందీప్, బల్లపూ యాదగిరి, మిన్నెలాపురం సిద్ధులు, వడ్డేపల్లి వెంకటరెడ్డి, అట్ల నర్సిరెడ్డి, పందిపెల్లి నర్సిరెడ్డి, ఎనుముల భాస్కర్, చెరుకూరు శ్రీనివాస్, కొండ హరికృష్ణ, ఎండి యాకుబు, గుంటుపల్లి హరినాథ్, కర్రే రవి, కుమ్మరి సత్తయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కంఠం కరుణాకర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిపండుగలను పురస్కరించుకుని బచ్చన్నపేట మండల గోపాల్ నగర్ గ్రామ ప్రజలకు గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. మండల ,ప్రజలకు ,గ్రామ ప్రజలకు ,నాయకులకు, కార్యకర్తలకు, హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.